# నల్లమిల్లికి ప్రజల మద్దతు

## - అనపర్తి టికెట్ టిడిపిదే... నల్లమిల్లి



**బిక్కవోలు,మేజర్‌న్యూస్ :** న్యాయం కోసం ప్రజల వద్దకు వెళ్లిన నల్లమిల్లి కుటుంబ సభ్యులకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఆదివారం మండలంలోని కొంకుదురు గ్రామంలో న్యాయం కోసం ప్రజల వద్దకు కార్యక్రమాన్ని నల్లమిల్లి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. నల్లమిల్లికి ప్రజలందరూ అండగా ఉంటామని భరోసా ఇస్తూ నల్లమిల్లి కుటుంబ సభ్యులకు బ్రహ్మరథం పట్టారు. మహిళలు అడగడుగున హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా నల్లమిల్లి మాట్లాడుతూ ఉమ్మడి కూటమి నాయకులు పునరాలోచించడం జరిగిందని, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అనపర్తి అసెంబ్లీ టికెట్ తెలుగుదేశం పార్టీ తరపున నాకు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, ఉమ్మడి కూటమి అభ్యర్థిగా పోటీలో నిలిచేది మనమే గెలిచేది కూడా మనమేనని నల్లమిల్లి అన్నారు. మా కుటుంబ సభ్యులకు ప్రజల ఇస్తున్న మద్దతు, మాపై చూపుతున్న ఆదరణ మరువలేనిదని, మీకు ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నారు. తెలుగుదేశం పార్టీని, కార్యకర్తలను కాపాడవలసిన బాధ్యత నాపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం,8 ఏప్రిల్ 2024




# గోదారమ్మ..గొల్లుమంటోంది

**- నదీ ప్రవాహానికి అడ్డుకట్ట**
**- అక్రమ ఇసుక తవ్వకాలతో అడుగంటిన భూగర్భ జలాలు**
**- ఏటిగట్టుకు ఏమవుతుందో అని ఆందోళన**





**పెరవలి,మేజర్‌న్యూస్ :** గోదారమ్మ గొల్లుమంటోంది.. ఇసుకాసురుడి పదగట్టనలో నలిగిపోతుంది భారీ యంత్రాలతో గోతులు పెడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలోకి వెళ్లింది. గోదారమ్మ ఒడిలో సేద్యం చేసుకునే రైతన్నలకు భూగర్భ జలాలు అందించలేకపోతున్నది. తన నీటి కోసంపరితపించేపశువులకువేసవిలో తాగునీరు అందించలేకపోతున్నది.

వివరాలలోకి వెళ్తే...తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలంలో తీపర్రు ఇసుక ర్యాంపులో ఇసుక అక్రమ తవ్వకాలతో గోదారమ్మ గొల్లుమం టోంది. గతంలో ఎన్నడూ లేనటువంటి చూడనటువంటి విధంగా గోదావరి నీటి ప్రవాహాన్నికి అడ్డుకట్ట వేసి మరీ ఇష్టానుసారం భారీ యంత్రాలతో ఇసుక తవ్వకాలకు పాల్పడటం,అడ్డు అదుపు లేకుండా ఇష్టానుసారం తవ్వకాలు చేయడంతో గోదారమ్మ గొల్లుమంటోంది. పెరవలి మండలం తీపర్రు ఇసుక ర్యాంపులో ఉసులుమర్రు తీపర్రు గ్రామాల పరిధిలో జరుగుతున్న ఈ అక్రమ ఇసుక తవ్వకాలు చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే. ఇక్కడ నదీ గర్భంలో నిబంధనలకు విరుద్ధంగా భారీయంత్రాలతో ఇసుక త్రవ్వి భారీ లారీలతో ఇసుకను తరలిస్తున్నారు. ఇంత జరిగినా పట్టించుకోనే నాదుడే కరువయ్యారు. ఇక్కడ ర్యాంపుకు ఎటువంటి అనుమతులు లేవని బహిరంగంగా తెలిసినప్పటికి రెవెన్యూ, పోలీస్, మైనింగ్ డిపార్ట్మెంట్లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. పైనుంచి వచ్చే నదీ ప్రవాహానికి నేరుగా అడ్డుకట్ట వేసి పెద్ద పెద్ద బండరాళ్లతో రోడ్డును ఏర్పాటు చేసి భారీ మిషన్లతో ఇసుక త్రవ్వకాలు చేస్తున్నారు. దిగువకు వచ్చే నీటి ప్రవాహంకి అడ్డుకట్ట వేయడంతో లంక గ్రామాల రైతులకు త్రాగు, సాగునీరు లేక తీవ్ర అవస్థలు స్థానిక లంక రైతులు మేజర్ న్యూస్ కు మొరపెట్టుకున్నారు. దీనిపై మేజర్ న్యూస్ ప్రతినిధి గోదావరి అడ్డకట్ట ఎేసిన ప్రదేశానికి ఏప్రిల్ ఆరో తేదీ శనివారం గోదావరి లంక ప్రాంతానికి వెళ్లి పరిశీలించగా రైతులు చెప్పిన దాంట్లో వాస్తవం కనిపించింది. లంకల్లో ఉండే వందలాది పశువులకు త్రాగునీరు లేకపోవడంతో రైతులు నానా ఇబ్బంది పడుతున్నామని వారు వాపోయారు. రైతుల కష్టాలు ఇలా ఉంటే ఇక ఇసుక తవ్వకాలకు అడ్డు అదుపు లేకపోవడంతో రాత్రి పగలు తేడా లేకుండా పెద్దపెద్ద గోతులు త్రవ్వకాలు చేస్తున్నారు. ఇదేమిటని ఎవరైనా అడుగుతుంటే వారిపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అజమాయిషి చేయవలసిన అధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. మైనింగ్ డిపార్ట్మెంట్ కు మాముళ్ళు మత్తుగా అందడంతో వారు ఇటువైపే రావటం మానేశారు అని లంక రైతులు వాపోయారు. నిబంధనల ప్రకారం గోదావరి నీటి ప్రవాహానికి 200 మీటర్ల దూరంలో మనుషులతో తవ్వకాలు చేపట్టవలసి ఉన్నప్పటికీ అన్నింటినీ తుంగలో తొక్కి ఇష్టానుసారం ఇక్కడ తవ్వకాలు చేస్తున్నారు. ఈ దళారీ వ్యవస్థకు అంతం ఎప్పుడో గోదారమ్మకు మనశ్శాంతి ఎప్పుడు లభిస్తుందో అని లంక గ్రామాల రైతులు ప్రజలు నిత్యం దేవుని మొక్కుకుంటున్నారు. గత 20 ఏళ్లలో ఎన్నడూ ఈ విధమైన దోపిడీ చూడలేదని గతంలో ఇసుక త్రవ్వకాలు కేవలం పగలే నిర్వహించగా ఇప్పుడు మాత్రం రాత్రి పగలు తేడా లేకుండా ఇసుకను వందలాది లారీలతో తరలించి వేస్తున్నారు, ఇంతటి దోపిడీ గతంలో ఎన్నడూ జరగలేదని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. అంతే కాకుండా గోదావరికి వరద ప్రవాహం వస్తే ఇసుక త్రవ్వకాల వల్ల ఏర్పడిన గుంతలలో పడి మనుషులు, పశువులు చనిపోయే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎక్కడ పడితే అక్కడ ఏటిగట్టుకు రహదారుల ఏర్పాటు చేసుకుని భారీ లారీలతో ఇసుక తరలించడం వల్ల ఏటిగట్టుకు ఏమవుతుందో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ అక్రమ ఇసుక తవ్వకాలకు అడ్డుకట్ట వేసే నాధుడు ఎవరా అని వెయ్యి కళ్ళతో ఇక్కడి ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఏదైనా ఏమైనా ఇసుకాసురుడు అంతం జరగాలని, గోదారమ్మకు కష్టం తొలగాలని తద్వారా గోదారమ్మ పై ఆధారపడిన తమకు తమ పశువులకు తమ పొలాలకు మంచి రోజులు రావాలని లంక భూముల రైతులు ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలియచేశారు.

## లక్ష్య సాధనతోనే ఉజ్వల భవిష్యత్

**- ఎమ్.ఎన్.ఆర్**
**టాలెంట్ టెస్టుకు అనూహ్య స్పందన**




**అనపర్తి, మేజర్‌న్యూస్ :** ప్రతి విద్యార్థి తమ భవిష్యత్ ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని, పదవ తరగతి పూర్తి చేసుకుని ఇంటర్మీడియట్ ప్రారంభంలో విద్యార్థులు వేసే అడుగులు వారి జీవితాన్ని అత్యున్నత శిఖరాలు అధిరోహించే దిశగా తీసుకొని వెళ్తుందని, ఆ దిశగా మలుచుకునే బాధ్యత వారి పైనే ఉందని ఎమ్.ఎన్.ఆర్ విద్యాసంస్థల ఛైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణరెడ్డి అన్నారు. ఇటీవల పదవ తరగతి పరీక్షలు పూర్తి చేసుకుని ఇంటర్ , తత్సమాన విద్యల వైపు పయనించే విద్యార్థులకు ఆదివారం స్థానిక ఎమ్ ఎన్ ఆర్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల నుండి అనూహ్య స్పందన లభించింది. అనపర్తి పరిసర ప్రాంతాలకు చెందిన 42 గ్రామాల నుండి సుమారు 650 మంది విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు. పదవ తరగతి తర్వాత ఏఏ కోర్సుల్లో చేరాలి, ఆయా కోర్సుల వివరాలు, ఐఐటి & నీట్ విద్య, తర్వాత భవిష్యత్ లక్ష్యాలను సాధించాలంటే ఏ విధంగా సిద్ధం కావాలి అనే పలు అంశాలు పై విద్యార్థులకు అవగాహనా కలిగించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ జేఈఈ %ఽ% నీట్ శిక్షణ కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి అక్కడ హాస్టల్ లో ఉండి చదువుకునే ఇబ్బంది లేకుండా తమ కళాశాలలోనే గత రెండు సంవత్సరాలుగా కార్పొరేట్‌కాలేజీలకుదీటుగా అనుభవజ్ఞులైన ప్రత్యేక అధ్యాపక బృందంతో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు కళాశాల అధ్యాపక బృందం సమాధానాలు అందించారు.

అనంతరం విద్యార్థులకు ప్రతిభా పరీక్షా నిర్వహించారు. పరీక్షలో విజేతలకు విలువైన బహుమతులు అందజేయునట్లు ప్రిన్సిపల్ తాడి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యభామ స్కూల్ డైరెక్టర్ మల్లిడి మాధవి లత, శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్స్ ఎన్.నవీన్, టి.రామభద్రారెడ్డి, ఐఐటీ & నీట్ ఇంచార్జ్ శివయ్య, సత్యభామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ బి.చలపతి, అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ నిరసన



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఢిల్లీ సీఎం అరవింద్ క్రేజీవాల్ అక్రమ అరెస్టు ఖండిస్తూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం దర్నాచౌక్ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎలక్టోరల్ బాండ్ కుంభకోణంలో ప్రజల దృష్టిని మరలించడం కొరకే అరవింద్ క్రేజీవాల్ అరెస్ట్ చేశారని జిల్లా కన్వీనర్ నరాల శివ అన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి కాళ్ళూరి కృష్ణమోహన్,రాష్ట్ర కన్వీనర్ కాదా వరప్రసాద్,రియాజ్ మహమ్మద్, వై. రాంబాబు, ఎన్ని ఎస్ రామారావు, మహాలక్ష్మి, గంధ్రి నాగేశ్వరరావు, కాకినాడ సీటి కోఆర్డినేటర్ వంగపండు కృష్ణమూర్తి, జిల్లా నాయకులు మహ్మద్ షాకీర్, ముసునూరి అచ్యుత రామరాజు, సీనియర్ నాయకులు పుల్లెల సుబ్రహ్మణ్యం, చీమలకోండ శ్రీరామ్మూర్తి, శేఖర్, పేపకాయల కనక దుర్గ, కాంగ్రెస్ నాయకులు చేక్కా నూకరాజు, కర్రి సతీష్, ఆర్పిఐ పిట్ట వరప్రసాద్, ఆర్.టి.ఐ. నాయకులు పప్పు దుర్గ రమేష్, సి. పి.యమ్. జుత్తుక శ్రీను, సిఐటియు రమణ, ఆర్.సి.పి.ఐ.ఉమ్మడి గోదావరి జిల్లా కార్యదర్శి యమ్. నాగమణి, ఏప్.టి.యు. కార్యదర్శి వి.మంగా దేవి, పద్మ పాల్గొన్నారు.

## ఆదిత్య సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్.నరసింహారావుకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం, సూరంపాలెంలో గల ఆదిత్య కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో హ్యూమానిటీస్ అండ్ బేసిక్ సైన్సెస్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న ఐ.నరసింహారావు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందినట్లు ఆదిత్య విద్యసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డితెలిపారు. ప్రొ. జి.వి.ఎస్.ఆర్. ఆంజనేయులు నేతృత్వంలో "ఆల్ఫా లాగరిథమ్ ట్రాన్స్‌ఫార్మ్ సెమీ లాజిస్టిక్ డిస్ట్రిబ్యూషన్ కోసం వివిధ కంట్రోల్ చార్ట్‌లపై అధ్యయనం" అనే అంశంపై అతను సమర్పించిన థిసిస్ కు ఈ డాక్టరేట్ పొందారని తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య విద్యసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రమేష్, డీన్ పి.ఎస్.వి.వి.ఎస్. రవి కుమార్, హ్యూమానిటీస్ అండ్ బేసిస్ సైన్సెస్ విభాగాల అధిపతులు బి.జ్యోతి మరియు డాక్టర్ సి.రాజశేఖర్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, తదితరులు డాక్టర్ ఐ.నరసింహారావుని అభినందించారు.

## వైసిపి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థుల ఆధ్వర్యంలో వైసీపీలో చేరిక



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** కాకినాడ వైసిపి ఎంపీ అభ్యర్థి చలమల్ల శెట్టి సునీల్ మరియు పెద్దాపురం ఎమ్మెల్యే అభ్యర్థి దొరబాబు ఆధ్వర్యంలో పలువురు వైఎస్ఆర్సిపి లో చేరారు. సామర్లకోట పట్టణ పరిధి 30 వ వార్డులో వైఎస్ఆర్సిపి కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, పెద్దాపురం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబులు ఆదివారం ఉదయం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికి తిరుగుతూ కాకినాడ ఎంపీగా సునీల్ ను, పెద్దాపురం ఎమ్మెల్యేగా దొరబాబును ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. అనంతరం 28వ వార్డు రెడ్నం సునీత ఆధ్వర్యంలో సిహెచ్ గంగాధర్, సిహెచ్ భానుప్రసాద్, ఏ లోకేష్, ఎన్ మణికంఠ, డి.దుర్గా, కే గోవింద్, ఎం.తేజ, కుమార్ తదితరులు వైసిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సునీల్ దొరబాబులు వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మోరి జాతరలు

**- సోమవారం తీర్థం**
**- మంగళవారం ఆలయాల మూసివేత**







**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ఆదివారం రాత్రి వివిధ గ్రామ దేవతల జాగరణ మహోత్సవాలు వైభవంగా జరిగాయి. సోమవారం తీర్థ మహోత్సవాలు జరగనున్నాయి. కాకినాడ జిల్లాకు సంబంధించి పెద్దాపురం మండలం కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారి జాతర కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది. ఆలయ కార్య నిర్వహణ అధికారి టి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేటి నుంచి మే 21వ తేదీ వరకు 45 రోజులు పోటు అమ్మవారి జాతర జరగనుంది. ఈ 45 రోజులు ఆలయ చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్‌గా పెద్దాపురం మరిడమ్మ దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ రామమోహన్ రావును నియమించారు. పెదపూడి మండలం కాండ్రేగుల శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఉత్సవాలు కూడా వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవాదాయశాఖ కార్య నిర్వహణ అధికారి జి.శివ బాబు, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఎం.మురళి వీరభద్రరావు పర్యవేక్షణ చేస్తున్నారు. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చింతలూరు నూకాలమ్మ అమ్మ వారి ఉత్సవాలకు భారీగా జనం హాజరయ్యారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.ఎస్.ఆర్. కృష్ణ, సిబ్బంది భాస్కర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. రాత్రి జాగరణ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కాకినాడ పెద్ద మార్కెట్లోని శ్రీ నూకాలమ్మ ఆలయ ఈఓ సత్యవాణి, టూ టౌన్ వద్దనున్న శ్రీనూకాలమ్మ అమ్మ అమ్మవారి ఆలయ ఈఓ పి.కె.లక్ష్మణరావు ఆయా ఆలయాల్లో జాతర మహోత్సవాలు వైభవంగా ప్రారంభించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న అభ్యర్థులు ఆలయానికి వచ్చినప్పటికీ ఈవోలు వారికి దూరంగా ఉన్నారు. సిబ్బంది దర్శనం చేసి పంపించారు. ముఖ్యంగా కాండ్రకోట, కాండ్రేగుల, చింతలూరు అమ్మోరి ఆలయాలకు వేల సంఖ్యలో భక్తులు మొదటి రోజే తరలివచ్చారు. అమావాస్య రోజైన సోమవారం ఇక్కడ తీర్థ మహోత్సవాలు జరగనున్నాయి. సోమవారం అమావాస్య రావడం చాలా పవిత్రంగా భావిస్తారు. సోమావతి అమావాస్య అంటారు. దీంతో అమ్మోరి ఆలయాలకు పెద్ద ఎత్తున భక్తులు రానున్నారు. మంగళవారం ఉగాది రోజున మాత్రం ఈ ఆలయాలు మూసివేస్తారు.

# రైతు సంక్షేమం, బలహీన వర్గాల అభివృద్దే టిడిపి అజెండా

**- యల్లమిల్లి, నాయకంపల్లి గ్రామాలలో**
**చైతన్య రథంపై ఎన్నికల ప్రచారంలో జ్యోతుల నెహ్రూ**





**గండేపల్లి, మేజర్ న్యూస్ :** టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల సంక్షేమం అభివృద్ధి, బలహీనవర్గాల అభివృద్దె టిడిపి అజెండా అని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లి మండలం యల్లమిల్లి, నాయకంపల్లి గ్రామాలలో ప్రజల నిరాజనాలతో మహిళల మంగళహారతులతో చైతన్య రథంపై జ్యోతుల నెహ్రూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ అవ్వా తాతలకు వెయ్యాల్సిన ఫెంక్షన్ సమయానికి వెయ్యకుండా తమ కాంట్రాక్టర్ల ఖాతాలకు జమ చేసుకున్న జగన్మోహన్ రెడ్డి తన మోసాలు రాష్ట్ర ప్రజలకు తెలియదు అనుకోవడం ఆయన అమాయకత్వం అని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఏప్రిల్ నెల నుండి 1000 రూపాయలు పెంచి ఏప్రిల్, మే, జూన్ నెలల పెన్షన్ చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత జులై నెలలో ఈ మూడు నెలల 3000, జూలై నెలలో పెంచిన 4000 కలిపి 7000 ఇవ్వడం జరుగుతుందని చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని నెహ్రూ అన్నారు. తెలుగుదేశం పార్టీ అవిర్భావం నుండి బిసి లు అండగా ఉన్నారని, బిసి ల అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యం అన్నారు. వైస్సార్సీపీ ప్రభుత్వం బిసి కార్పొరేషన్‌లను నిర్వీర్యం చేసిందని అన్నారు. 56 కార్పొరేషన్‌ల పేరుతో బలహీనవర్గాల వారిని మోసం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి ని నమ్మొద్దు అన్నారు. ఈ మధ్య గుంటూరులో చంద్రబాబు, పవన్కళ్యాణ్ విడుదల చేసిన బిసి డిక్లరేషన్ తో బలహీన వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చెందుతున్నారని అన్నారు. బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసే టిడిపికి నియోజకవర్గ అభివృద్ధికి సంక్షేమానికి పాటుపడే నాకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీ తో గెలిపించవలసిందిగా కోరుతున్నానని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా చట్టాలు పనిచేయాలి

**- సి.పి.ఎం.పార్టీ జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ**



**వి.ఆర్.పురం, మేజర్‌న్యూస్ :** నిష్పక్షపాతంగా చట్టం తన పని తు.చ. తప్పకుండా చేయాలని సి.పి.ఎం.పార్టీ జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ కోరారు. శనివారం కూటూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మిని గ్రామస్తులు జీ.వో నెంబర్ 3 గురించి, పోలవరం విషయంలో గతంలోఎన్నికల హామీలను నెరవేర్చాలని, లక్షా పదిహేను వేలరూపాయలు ఇచ్చిన భూములకు ఐదు లక్షల రూపాయలు ఇస్తానన్నారు, ఆర్ & ఆర్, ఆరు లక్షల ఎనభై ఐదువేల రూపాయలు ఇచ్చిన వాటికి 10లక్షలు రూపాయలు చేస్తామని చెప్పారు, మరియు రెండుసార్లు వరదలకు ఇండ్లకు నష్టపరిహారం ఇస్తానని ప్రచారం చేశారు, ఆ వాగ్దానాలు ఏవీ మాకు నెరవేరలేదని ప్రశ్నిస్తే అందుకు విరుద్ధంగా దురుసుగా ప్రవర్తించారని ఆయన అన్నారు. అంతేకాకుండా అక్కడున్న పోలీసులు బెదిరింపులకు దిగారని ఆయన తెలిపారు. ఆదివాసీ గిరిజనులపై బెదిరింపుకు దిగడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆదివాసీలపై దాడి చేసినటువంటివారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ దాడిలో రాజు, వినోద్ అనే యువకులకు తీవ్ర గాయాలయ్యాయని ఆయన అన్నారు. గిరిజనులను భయభ్రాంతులకు గురి చేశారని, ఈ విషయాలపై తక్షణమే విచారణ జరిపించి, చర్యలు తీసుకోవాలని సూచించారు. లేనియెడల ఎన్నికల కమీషన్ కు, ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# వేమవరంలో టిడిపిలోకి పలువురు చేరిక



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలం వి.వేమవరం గ్రామం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు వందమంది మునిరెడ్డి శ్రీరాములు, మునిరెడ్డి రాంబాబు, నిమ్మకాయల రంగనాగ్ ఆధ్వర్యంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్న రాజప్ప కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావును చట్టసభలకు పంపుదాం

- సి.పి.ఎం.పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** చట్టసభల్లోకి ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావును గెలిపించి పంపిస్తే మన కోసం పోరాటం చేస్తారని సి.పి.ఎం.పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు కోరారు. ఆదివారం కుందులూరు పంచాయతీ పరిధిలోని గుల్లేటివాడ, ముఖ్య నాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. పోడు భూములకు పట్టాలు రావాలన్నా, గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావు ను గెలిపించుకోవాలని సూచించారు. పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకునే బాధ్యత మనదేనని ఆయన అన్నారు.ఈ సమావేశంలో మండలకమిటీసభ్యులు కమ్మిచిచ్చు సత్యనారాయణ, (సత్తిబాబు) గ్రామస్తులు పాల్గొన్నారు.


సూర్య
తూర్పుగోదావరి
సోమవారం
8 ఏప్రిల్ 2024




# ఈఓ ఉదాసీనత









- అక్రమంగా ప్రమోషన్ పొందటం కోసం ఈఓ సంతకం ట్యాంపరింగ్ చేసినట్టు నిర్ధారణ
- దేవస్థానంలో సంబంధిత ఫైల్ మాయం చేయడంపై స్పందించని ఈఓ
- లంచాలు మింగి నేరగాళ్లకు పదోన్నతులు
- ఒత్తిళ్లకు తలొగ్గి నేరగాళ్లపై క్రమశిక్షణ చర్యలు తీసుకోని ఈఓ

**అన్నవరం,మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానంలో ఈఓ సంతకం ట్యాంపరింగ్ చేసిన విషయం సూర్యప్రత్యేకకథనం అందించిన విషయం విదితమే. దేవస్థానంలో వ్రత విభాగంలో వ్రత పురోహితులకు సీనియారిటీ ప్రకారం ప్రమోషన్‌లు జరుపుతారు. మూడవ తరగతి నుండి రెండవ తరగతి ప్రమోషన్ పొందటం కోసం కొంతమంది పురోహితులు గతంలో ఒక జాబితా తయారుచేసి దానిమీద అప్పటిఈఓప్రస్తుతఈఓ రామచంద్ర మోహన్ సంతకం ట్యాంపరింగ్‌చేసి ఇచ్చినట్టు నిర్ధారణ అయినప్పటికీ నేరగాళ్లపైక్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పదోన్నతులవిషయంలో తమకు అనుకూలంగా ఆదేశాలివ్వాలని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినసంబంధిత పురోహితులు రిట్ పిటిషన్ నెంబర్ : 14043/ 2020 దాఖలు చేయడం జరిగింది. ఈ కేసులో దేవస్థానం తరఫున కౌంటర్ దాఖలు చేయడం జరిగింది. ఈ కౌంటర్‌లో పిటిషన్ దారులు దేవస్థానానికి సమర్పించినజాబితాలోఅప్పటిఈఓ రామచంద్ర మోహన్ సంతకం వేరే ఆఫీసు ఫైల్లో సంతకం ఈ జాబితాలోట్యాంపరింగ్‌చేసిఅక్రమంగా పదోన్నతులు పొందాలని చూశారని,దీనిపై విచారణాధికారిని నియమించి విచారణచేస్తున్నామని, విచారణ అధికారి నివేదిక ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానానికి తెలిపి కూడా క్రమశిక్షణా చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం. ఈ ట్యాంపరింగ్ చేసిన పురోహితులకు కేసు పెండింగ్‌లో ఉండగానే పదోన్నతులు కూడా చేయడం జరిగింది. త్వరలో కేసులో భాగస్తులైన మిగిలిన వారికి కూడా పదోన్నతులు ఇవ్వడానికి అధికారులు సిద్ధంగా ఉన్నట్టు సమాచారం. ప్రభుత్వ అధికారి అయిన ఈఓ సంతకం ట్యాంపరింగ్ చేసినా కూడా చర్యలు తీసుకోకపోవడం లేదంటే ఈఓపై రాజకీయ ఒత్తిళ్లా లేక మామూళ్ల మత్తు వలన ఉదాసీనత ప్రదర్శిస్తున్నారా అనే సందేహాలు కలుగుతున్నాయి. ఈఓ రామచంద్రమోహన్ సంతకాన్ని ట్యాంపరింగ్ చేసిన వారిపై కోర్టుకు తెలిపిన ప్రకారం క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని లేదంటే ఈ ప్రభావం మిగిలిన విభాగాలలో కూడా జరిగే ప్రమాదం లేకపోలేదని కావున ఉదాసీనత ప్రదర్శించకుండా తప్పుచేసినవారిపై చర్యలు తీసుకుని పరిపాలనపై ప్రభావం పడకుండా పట్టు సాధించాలని పలువురు కోరుతున్నారు.

## ఆదిత్య బిజినెస్ స్కూల్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సదస్సు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా రంగరాయ మెడికల్ కాలేజీ కి చెందిన డాక్టర్ పి. శ్రీనివాసన్, శ్రీ రూపా యోగ స్పెషలిస్ట్ మై హెల్త్ మై రైట్ అనే థీమ్‌తో విద్యార్థులకు ఆరోగ్య సంరక్షణ గురించి చక్కటి సలహాలను అందజేసారు. కోవిడ్ 19 తరువాత పిల్లలు మానసికంగా క్రుంగుబాటుకి గురి అవుతున్నారని, దానిని అధిగమించుట కొరకు యోగ అనుసరి (ధ్యానము ) ఒక మెడిసన్ లాగా ఉపయోగపడుతుందని వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, దైనందిక జీవితంలో ప్రతీరోజు యోగ, లేదా క్రీడలకు తప్పనిసరిగా కొంత సమయం కేటాయించాలనికోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయ భార్గవి హెచ్.ఓ.డి. గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఆదిత్యయాజమాన్యం తరుపున ప్రిన్సిపాల్ డా.సంజయ్ ముఖ్య అతిథిని దుస్సలువా, జ్ఞాపకాలతో ఘనంగా సత్కరించారు.

## క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే పవిత్ర రంజాన్ మాసం

- హాబిబియా మసీద్ ఇఫ్తార్ లో వనమాడి కొండబాబు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే పవిత్ర రంజాన్ మాసమని, రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ముస్లిం సోదరులు నెల రోజుల పాటు చేసే నమాజు, కఠోర ఉపవాసం వల్ల మరింత శక్తి, నిగ్రహం ఏర్పడుతుందని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా సాంబమూర్తి నగర్ హబీబియా మసీద్ కమిటీ వారు నిర్వహించిన ఇఫ్తార్ కార్యక్రమంలో ఆదివారం మనం వనమాడి కొండబాబు పాల్గొన్నారు.


ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో, అత్యంత కఠోరమైన ఉపవాసాన్ని కొనసాగిస్తూ భగవంతుని సేవలో ఉండటం అల్లా గొప్ప శక్తి వల్లే సాధ్యమవుతోందని, నెల రోజుల పాటు ముస్లిం సోదరులు చేసే నమాజు, కఠోర ఉపవాసం వల్ల మరింత శక్తి, నిగ్రహం ఏర్పడుతుందని, మానవాళి సుఖ సంతోషాలతో ఉండాలని రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేసే పవిత్ర కార్యక్రమం అందరికీ ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జిలానీ, షరీఫ్, మైనార్టీ నాయకులు ఎం.ఎ తాజుద్దీన్, ఎస్.కె. బాబులు, ఎస్.కె. రహీమ్, అశ్రీఫ్ అలీ,ఎం.డి.ఖాన్, ఎం.డి ఆన్సర్, ఎం.ఎ. సయ్యద్, మొహిద్దీన్, కస్మూర్,అన్వర్, సిరాజుద్దీన్, ఎం.డి. గౌస్, జప్రుల్లా ఖాన్,జారు,కరీముల్లా,అర్బన్ భాష, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## వైరస్ కారణంగా గవద బిళ్ళలు - డా.అనూష రాయ్



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** 15ఏళ్ళ లోపు పిల్లలలో వైరస్ కారణంగా గవద బిళ్ళలు (మమ్స్) వ్యాధి వస్తుందని పెద్దాపురం పిపి యూనిట్ మెడికల్ ఆఫీసర్ ఎల్.అనూషరాయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ తుంపర్లు, దగ్గు ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందని, జ్వరం, గొంతు వాపు, గొంతు నెప్పి, ఒళ్ళు నెప్పులు, నీరసం, పెరోటెడ్ గ్రంధి వాపు, వంటి లక్షణాలు కనిపిస్తాయని ఆమె తెలిపారు. తగిన పోషకాహారం, ద్రవ ఆహారం ఎక్కువగా తీసుకోవాలని, దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు వెంటనే చికిత్స చేయించుకోవాలని డా.అనూషరాయ్ తెలిపారు. పిల్లలు సబ్బు మరియు నీటితో క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవాలని, దగ్గేటపుడు, తుమ్మేటపుడు నోటిని కప్పుకోవాలని, ఇంటిలో మరియు ఇతరులకు దూరంగా ఉండాలని, పానీయాలు, తినే పాత్రలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు.

## 'గోవిందగిరి' పై ఉగాది వేడుకలకు ఏర్పాట్లు




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ. పోలవరం సమీపంలోని గోవిందగిరిపై శ్రీవేంకటేశ్వరస్వామి వారి దివ్యక్షేత్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఉగాది వేడుకలు నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 9వ తేదీ ఉగాది రోజున తిరుమల మాదిరిగా నిత్య పూజా కైంకార్యాలతో పాటు ప్రత్యేక పూజలు ఉదయం 9.00గంటలకు ప్రారంభం అవుతాయని నిర్వాహకులు తెలిపారు. ఉగాది ఆస్థానం (పంచాంగ శ్రవణం), మధ్యాహ్నం విశేష అన్న సమారాధన జరుగుతుందని ఆలయ అధికారి నారాయణరాజు ఆదివారం తెలిపారు. ఉగాది ఏర్పాట్లలో ఆలయ అధికారులు, అర్చక స్వాములు, వేద పండితులు, ఆలయ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ధర్మ ప్రచార సేవా భక్త మండలి కో-ఆర్డినేటర్ నల్లమిల్లి వేంకట రామారెడ్డి మాట్లాడుతూ ఉగాది రోజున యావన్మంది భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి ఆయా కార్యక్రమాలలో పాల్గొని, శ్రీవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు. శ్రీవారి సేవకులు డ్రస్ కోడ్ పాటించాలని అని ఆయన కోరారు.

## గరుడ సింహ వాహనాలపై శ్రీనివాసుడు


- ఘనంగా అధ్యయనోత్సవాలు





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా భాసిల్లుతున్న శ్రీదేవి భూదేవి సమేత వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి అధ్యయనోత్సవాలు మూడవరోజు ఘనంగా జరిగాయి. స్వామివారికి చతుర్వేద పారాయణ, ద్రవిడ వేదపారాయణం సాయంత్రం గరుడ వాహనం,సింహ వాహనం పల్లకి పై స్వామి వారి గ్రామోత్సవం చంగోళం పారాయణం, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాలను తిలకించేందుకు వేలాదిమంది భక్తుల తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయా కార్యక్రమాలను డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, సిబ్బంది పర్యవేక్షించారు.

# కార్మికుల భద్రతకు తిలోదకాలు



- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్టోన్ క్రషర్ల యాజమాన్యం
- గాయపడిన కార్మికునికీ అత్యవసర వైద్యం అందని పరిస్థితి
- తాజాగా యాజమాన్యం నిర్లక్ష్యంతో కాలు ఎముక విరిగిన కార్మికుడు
- పట్టించుకోని పివిఆర్ స్టోన్ క్రషర్ యాజమాన్యం

**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం మండలం నందు ఉన్న స్టోన్ క్రషర్లు యాజమాన్యం వారు మిల్లుల వద్ద పని చేసే కార్మికులకు సరైన భద్రత కల్పించడం లేదు అని అనేక సార్లు అధికారుల వద్ద మొత్తుకున్నా వారు పెడచెవిన పెడుతున్నారే తప్ప కార్మికుల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న యాజమాన్యం పై చర్యలు తీసుకోవడంలో మెతక వైఖరి వహిస్తున్నారు. అసలు స్టోన్ క్రషర్ల వద్ద పని చేసే కార్మికుల భద్రత ప్రస్నార్థకమే అనే దానికి ఈ ఉదంతమే మంచి ఉదాహరణ. ది 2/2/2024 తేదీన ఏలేశ్వరం మున్సిపాలిటీ పరిధిలో గల పివిఆర్ స్టోన్ క్రషర్ నందు సోమవారానికి చెందిన రామిశెట్టి వెంకటేశ్వరులు అనే కార్మికుడు మిల్లులో జాం అయిన రాళ్లను ఇనుప రాడ్ సహాయంతో తొలగిస్తున్న సమయంలో రాడ్ అదుపుతప్పి అతని ఎడమ కాలును బలంగా తాకడం వలన అతని ఎడమ కాలు ఎముక 3 ముక్కలుగా విరిగిపోయింది. ఈ ప్రమాదం కేవలం యాజమాన్యం నిర్లక్ష్యమేనని కార్మికులు వాపోతున్నారు. ప్రమాదంలో గాయపడిన కార్మికుని అత్యవసర వైద్యం అందించవలసిన యాజమాన్యం పట్టించుకోకపోవడం వలన కార్మిక కుటుంబాస్తులే ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించుకోవడం చూస్తుంటే అసలు యాజమాన్యం కార్మికుల హక్కులను ఏ రీతిగా కాలరాస్తున్నారో ఈ ఉదంతమే ఒక ఉదాహరణ అంటూ మండిపడుతున్నారు. ఈ రీతిగా కర్మాగారంలో భద్రతను, కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్న స్టోన్ క్రషర్ (పివిఆర్) యాజమాన్యంపై తక్షణం చర్యలు తీసుకుని కార్మికునికి న్యాయ్యం చేయవలసిందిగా సామాజిక కార్యకర్త తాడి ప్రసాద్ డిమాండ్ చేసారు.

## దివ్యాంగ విద్యార్థులకు భవిత కేంద్రాల ద్వారా ఉచితంగా ఫిజియోథెరపి సేవలు

- వారంలో ఒక రోజు ఇళ్ళ వద్దకు వెళ్ళి భవిత సిబ్బంది ప్రత్యేక శిక్షణ
- ఐఇఆర్‌టి ఉపాధ్యాయులు బి.దుర్గాప్రసాద్ రెడ్డి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** శారీరకంగా, మానసికంగా పుట్టుకతోనే ఏదో లోపంతో జన్మించిన విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన భవిత కేంద్రం ఎంతో ఆసరాగా నిలుస్తుందని, పెద్దాపురం భవిత కేంద్రం ఐఇఆర్‌టి ఉపాధ్యాయులు బి.దుర్గాప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ చీకటిలో ఉన్నవారి భవితను గుర్తించి, భవిత కేంద్రం ద్వారా విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు అందరితో సమానంగా జీవించేలా భవిత కేంద్రం దోహదపడుతుందని తెలిపారు. పెద్దాపురం పట్టణంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వెనుక మహాత్మా గాంధి మున్సిపల్ స్కూల్ నందు భవిత కేంద్రంను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇక్కడ ప్రత్యేక అవసరాలు కలిగిన సుమారు 30 మంది చిన్నారులకు సోమవారం నుండి శుక్రవారం ఫిజియోథెరపిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మందబుద్ధి, దృష్టి, వినికిడి లోపాలు కలిగిన విద్యార్థులకు స్పీచ్ థెరపి, బ్రెయిలి లిపిలో శిక్షణతో జీవితం అందిపుచ్చుకునేలా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతీ మంగళవారం ప్రత్యేక ఫిజియోథెరపి శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. అడుగు తీసి అడుగు వేయాలేని చిన్నారులందరికి నడక నేర్పిస్తున్నామని, ఐఇఆర్‌పి (ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రీసోర్స్ పర్సన్) లు చిన్నారుల ఇంటికి వెళ్ళి ఫిజియోథెరపి సేవలు చేసేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. మాటలు రానివారికి స్పీచ్‌థెరపి ద్వారా శిక్షణ ఇచ్చి మాటలు వచ్చేలా చేస్తుండడంతో భవిత సేవలపై విద్యార్థుల తల్లితండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా విభిన్న ప్రతిభావంతులలో మార్పే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఐఇఆర్‌టి ఉపాధ్యాయులు బి.దుర్గాప్రసాద్‌రెడ్డి తెలిపారు. అంతేగాకుండా సాటి విద్యార్థులులా వారు కూడా ఉండాలని, శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, వారి మానసిక పరిస్థితిని అంచనా వేసి ప్రత్యేక శిక్షణ ఐఇఆర్‌టి ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఇస్తున్నామని, కావున విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల తల్లితండ్రులు, భవిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని దుర్గాప్రసాద్‌రెడ్డి తెలిపారు. అంతేగాకుండా భవిత కేంద్రాలకు వచ్చే విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం పలు రాయితీలు అమలు చేస్తుందని, భవిత కేంద్రానికి వచ్చేందుకు రవాణా ఖర్చులు ప్రతీ నెల రూ.300 ఇస్తుందని, వారితోపాటు వారికి భద్రతగా వచ్చే తల్లితండ్రులకు రూ.250 చొప్పున రాయితీ ప్రభుత్వం ఇస్తుందని, దీనితో పాటు వారికి అవసరమైన పరికరాలు, ఆట వస్తువులను అందజేయడంతో పాటు మధ్యాహ్న భోజనం, దుస్తులు, వినికిడి యంత్రాలు, వీల్ ఛైర్‌లు తదితర వస్తువులను సమకూర్చడంతో పాటు అవసరమైన చిన్నారులకు శస్త్ర చికిత్సలు చేయిస్తుందని ఐఇఆర్‌టి ఉపాధ్యాయులు బి.దుర్గాప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఐఇఆర్‌టి ఉపాధ్యాయులు ఆనందరావు తదితరులు ఉన్నారు.

# ఆత్రేయపురంలో ప్రజాగళనికి అపూర్వ స్పందన

- సూపర్ సిక్స్ పథకాలపై బండారు ఇంటింటా ప్రచారం
- పసుపుమయమైన ఆత్రేయపురం





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆదివారం టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానందరావు చేపట్టిన ప్రజాగళం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. నియోజకవర్గం జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్ మండల టిడిపి అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాగళ కార్యక్రమంతో ఆత్రేయపురం గ్రామం పసుపుమయం ఆయింది. కొంతమంది తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేశారు. తల్లికి వందనంతో ప్రతి ఇంట్లో చదువుకునే పిల్లలకు ఒకొక్కరికి ఏడాదికి 18 వేలు ఆర్థిక సాయం, 18 నుండి 45 సంవత్సరాల లోపు మహిళలకు ప్రతినెల 1500 ఆర్థిక సాయం, గృహిణులకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, అన్నదాతలకు చేయూత పథకం ద్వారా రూ.20,000 వేలు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతితో పాటు ప్రతినెల పెన్షన్ 4,000, 50 సంవత్సరాలు దాటిన బీసీ మహిళలకు ప్రతినెల 4,000 పెన్షన్ తదితర పథకాలు గురించి ప్రచారం చేశారు. ముందుగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి కొత్తపేట నియోజక ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానందం, జనసేన నియోజకవర్గ ఇంచార్జి బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్‌లు తోటకూర సుబ్బరాజు, కరుటూరి నరసింహారావు, మండల జనసేన అధ్యక్షులు చేకూరి కృష్ణంరాజు, ముదునూరి రాంబద్ర రాజు, సర్పంచ్ లు గడ్డం సుధారాణి, మెర్ల రాము, కాయల జగన్నాథం, నాయకులు పేర్చర్ల పుల్లంరాజు వర్మ, చిలువూరి సతీష్ రాజు, దండు రాంబాబు, జజ్జవరపు హరిబాబు, కాకి సూరిబాబు, చిటికెన సత్యనారాయణ, పాలింగి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అడ్డుపడితే వారి విజ్ఞతకే వదిలేస్తాం

- కాలమే సమాధనం చెప్పుతుంది
- రంపచోడవరం అసెంబ్లీ, అరకు పార్లమెంట్ రెండూ గెలుస్తాం
- ఛాలెంజ్ చేస్తున్నా
- ఎమ్మెల్సీ ఆనంతబాబు



**వి.ఆర్.పురం,మేజర్ న్యూస్:** ప్రచారం నిర్వహించకుండా అడ్డుప డితే వారి విజ్ఞతకే విది ,లేస్తాం,కాలమే సమాధానం చెప్పుతుందని, రంపచోడవరం నియోజ కవర్గంలో పార్లమెంట్, అసెంబ్లీ, రెండు స్థానాల్లో విజయం సాధించి తీరుతాం, మేంచేసిన అభివృద్ధి మాకు మంచి విజయాన్ని అందించితీ రుతుందనిఎమ్మెల్సీ ఆనంతబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, నివాసంలో మీడియా సమావేశంఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దమ్ము ధైర్యంఉంటే ఎన్నికల్లో నిష్పక్షపాతంగా ప్రజాస్వామ్య బద్ధంగా తేల్చుకుందాం, అంతేకానీ అమాయకులను రెచ్చగొట్టి ఆబ్దిపొందాలని చూస్తే, మీ పతనాన్ని ప్రజలే శాసిస్తారని ఆయన అన్నారు. ప్రశాంతంగా ప్రచారం నిర్వహిస్తుంటే ప్రజాదరణ లేని వ్యక్తులు అల్లర్లు సృష్టించాలని చూస్తే చట్టం తన పని తను చేసుకుంటూ పోతుందని ఆయన తెలిపారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఎవ్వరైనా వ్యవహారిస్తే శిక్ష తప్పదని ఆయన స్పష్టం చేశారు. కుళ్లు కుతంత్రాలు ఎన్నాళ్ళు ఉండవని, ఈఎన్నికల్లో నిజాయితీకి పట్టం కడతారని ఇది ముమ్మాటికీ అవునని ఆయన అన్నారు. మాకు కుళ్లు కుతంత్రాలు, తెలియదని, ప్రజలందరూ మావైపే ఉన్నారని, రాబోవు ఈఎన్నికల్లో ఘన విజయం ఖాయమని తెలిపారు. మా పరిధిలో అనుకున్నదానికన్నా ఇంకా అభివృద్ధికి సహకరించామని ఆయన తెలిపారు. ఇంకామావైపు నుండి తప్పులుంటే చెప్పండి మీడియా ముఖంగా కోరుతున్నానని ఆయన విన్నవించారు. పనిచేస్తాం,ఓట్లుఅడుగుతాం,అంతేకానీ మాయ మాటలు, శుద్ధ అబద్దాలు, పబ్బం గడుపుకోవడం నా రక్తంలోనే లేదని ఆయన స్పష్టం చేశారు. ఐదేళ్లు అవకాశం ఇవ్వండి, మీకు అండగా ఉండి ఋణం తీర్చుకుంటానని ఆయన అన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
సోమవారం
8 ఏప్రిల్ 2024


## శ్రీ నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి తోట



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారిని ఆదివారం అమావాస్య సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు, ప్రస్తుత జగ్గంపేట నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తోట వరహాలయ్య, తోట బాబ్జీ, జడ్పిటిసి గవరసాన సూరిబాబు, జోకా సీతబాబు, జోకా శ్రీను, జోకా నానాజి, జోకా సత్తిరాజు, ఓబిలిశెట్టి నాగభూషణం, తదితరులు ఉన్నారు.

## కందుల దుర్గేష్ కు మద్దతుగా సోదరీమణి కుమార్తెల ఇంటింటి ప్రచారం



**పెరవలి, మేజర్ న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం నడిపల్లి గ్రామంలో జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ సోదరీమణి అన్నపూర్ణ మరియు కుమార్తె రంగప్రియ ఇంటింట ప్రచారంలో పాల్గొని ఆడపడుచులను, అన్నదమ్ములను, అవ్వ, తాతలను ఆప్యాయంగా పలకరిస్తూ ఉమ్మడి పార్టీల యొక్క మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కందుల దుర్గేష్ కి గాజుగ్లాసు గుర్తుపై, పార్లమెంటు అభ్యర్థి అయిన దగ్గుపాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓటు వేయవలసిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీ ఓటు మా బాధ్యత...మీ ఓటు భద్రం

- ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులకి ముందస్తుగా ఓటింగుకి అవకాశం
- ఏప్రియల్ 15న జరిగే శిక్షణ కార్యక్రమంలో ఓటు నిర్దారణ
- ఎపిక్ కార్డు, ఉత్తర్వుల కాపీతో హాజరు కావాలి
- జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** "ప్రతీ ఓటరు తన ఓటు హక్కు వెయ్యాలి'అనేసంకల్పంతోఅదేనినాదంతోఎన్నికలలో విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాకె.మాధవీలత ఆదివారంఒక ప్రకటనలో తెలిపారు .ఎన్నికల ప్రక్రియలో కీలకమైన బాధ్యతలు నిర్వర్తించే ఉద్యోగులకి తమ అమూల్యమైన ఓటు వేయడానికి భరోసా ఇవ్వడం జరుగుతోందనీ, ఆమేరకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధం అయినట్లు మాధవీ లత తెలియచేశారు. ఇందులో భాగంగా ఎన్నికల విధుల్లో బాధ్యతలు నిర్వహించే ఉద్యోగులకు ఎన్నికల విధుల ఉత్తర్వులతో పాటుగా ముందస్తుగా ఫారం 12 జారీ చేసినట్లు తెలిపారు. ఫారం 12 లో తప్పులు సరిదిద్దేందుకు "నమూనా ఫారం-12" ఆయా శాఖల హెచ్‌వోడి లకి / డిడివోలకీ పంపడం జరిగిందన్నారు. వీటిని ఎన్నికల కమీషన్ వెబ్ సైట్ నుంచి కూడా డౌన్ లోడ్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.ఈ నెల (ఏప్రియల్) 15 న ఆయా నియోజక వర్గాల స్థాయిలో నిర్వహించే తొలి శిక్షణ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ మాధవీలత తెలియచేశారు. ఫారం 12 కి సంబంధించిన పూర్తి వివరాలు నింపి శిక్షణ కార్యక్రమం సందర్భంలో అంద చెయ్యలన్నారు. ఏమైన తప్పులు దొర్లితే వాటినీ సరిచేయడం జరుగుతుందని తెలియ చేశారు. ఎన్నికల విధుల్లో బాధ్యతలు నిర్వహించే ఉద్యోగులకు ఏప్రియల్ 15 న నిర్వహించే శిక్షణ కార్యక్రమం సందర్భంలో ఫేసిలిటేషన్ సెంటర్ నందు 10 టేబుల్స్ ఏర్పాటు చేసి, డేటా ఎంట్రీ ఆపరేటర్‌లని కేటాయించడం జరుగుతుందని తెలిపారు. వారి వద్దకు మీ డ్యూటీ ఉత్తర్వులు, ఫారం 12 , ఎపిక్ కార్డు తీసుకుని వెళ్లి మీ ఓటుని నిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. ఉద్యోగులు వారీ ఓటు హక్కును కలిగి ఉన్న నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి వద్ద నిర్దేశించిన తేదీలలో వెళ్ళి నేరుగా ఓటు వేసే అవకాశం ఉందని తెలిపారు. ఆర్వో ఆధ్వర్యంలో ఓటింగు ఫెసిలిటేషన్ కేంద్రాల వద్ద బ్యాలెట్ పత్రాలు అంద చేస్తారని, అక్కడే ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగు బూత్ నందు నేరుగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మీ ఓటు తెలుసుకునేందుకు "పబ్లిక్ పోర్టల్"

ఓటర్లకు సంభందించి సమగ్ర సమాచారం అందించేందుకు పబ్లిక్ పోర్టల్ ఎంతో ఉపయోగ పడుతుంది. ఓటర్లకు తమ ఓటు ఉందా ? , లేదా ? ... ఉంటే ఏ పోలింగ్ కేంద్రంలో ఉంది, ఎక్కడ ఉంది అనే సమాచారంతోపాటుగా.. బూత్ లెవెల్ అధికారి ఎవరు, ఫోటో ఓటర్ గుర్తింపు కార్డు (ఎపిక్) సంఖ్య వంటి అవసరమైన సమగ్ర సమాచారాన్ని పబ్లిక్ పోర్టల్ ద్వారా తెలుసుకునే వెసులుబాటు ఉంది.


## పురపాలక సంఘంలో 99 శాతం ఫించన్ల పంపిణి

### - కమీషనర్ కె.వి.పద్మావతి



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘంలో 14 సచివాలయాల పరిధిలో 99 శాతం ఫించన్ల పంపిణి జరిగినట్లు మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురపాలక సంఘంలో 6,215 ఫించన్లకు గాను 6,151 ఫించన్లు సచివాలయాల సిబ్బంది ద్వారా లబ్దిదారులకు ఫించన్లు పంపిణీ (99శాతం) చేసినట్లు ఆమె తెలిపారు.దీనిలోభాగంగా8వ తేది వరకు మిగిలిన ఫించనుదారులకు ఫించన్లు పంపిణీ చేయడం జరుగుతుందని, కావునఈ అవకాశాన్ని ఫించనుదారులు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ సూచించారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో పంచాంగ శ్రవణం



పెద్దాపురం, మేజర్ న్యూస్ : శ్రీ క్రోధినామ సంవత్సరం ఉగాది సందర్భంగా 9వ తేదిన పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అమ్మవారికి ప్రత్యేక పూల అలంకరణ చేయడం జరుగుతుందని దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి సి.హెచ్.రామ మోహనరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది రోజున ఉదయం 10 గంటల నుండి దేవస్థానం నందు పంచాంగ శ్రవణం నిర్వహించబడునని, అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి, పులిహోర ప్రసాదం వితరణ జరుగునని, కావున యావన్మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని, శ్రీ అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించవలసినదిగా ఆయన కోరారు.

## కుట్ర రాజకీయాలు చేస్తే చర్యలు తప్పవు

### - అసంతృప్తవాదులకు చంద్రబాబు హెచ్చరిక



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థి విజయం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత కలిసికట్టుగా పనిచేయాలని, కుట్ర రాజకీయాలు చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు గొర్లె సునీత మర్యాదపూర్వకంగా కలిసి రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. నియోజకవర్గం పరిస్థితి తన దృష్టిలో ఉందని, పరిశీలన చేస్తున్నామని చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అయితే నియోజవర్గంలో పార్టీ బలపరిచిన అభ్యర్థిని విజయానికి అందరూ పాటుపడాలని పరిస్థితి చక్కదిద్దే బాధ్యత తీసుకుంటామని ఆయన అన్నట్లు సమాచారం. రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ ప్రకటించిన అభ్యర్థిని మిరియాల శిరీష దేవి కి వ్యతిరేకంగా సభలు, సమావేశాలు నిర్వహించి పార్టీకి నష్టం చేస్తే ఎటువంటివారినైనా ఉపేక్షించేది లేదని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు హెచ్చరించారని నియోజకవర్గం పార్టీ పరిశీలకుడు పేర్కొన్నారు.

## తోట నవీన్ ఇంటివద్ద కాకినాడ జిల్లా టిడిపి నాయకుల ఆత్మీయ కలయిక



**కిర్లంపూడి, మేజర్ న్యూస్ :** కిర్లంపూడి తోట నవీన్ ఇంటివద్ద కాకినాడ జిల్లాలోని తెలుగుదేశం పార్టీ నాయకులు తోట నవీన్‌తో ఆత్మీయ కలయిక సమావేశాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, సుజన కృష్ణ రంగారావు, చిక్కాల రామచంద్రరావు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, వనమాడి కొండబాబు, వరుపుల సత్య ప్రభ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా యనమల, నిమ్మకాయల, జ్యోతుల మాట్లాడుతూ ఈ రోజున జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 24% యువత నిరుద్యోగులుగా మిగిలిపోయారని, 2.5 లక్షల రూపాయలు ప్రతి వ్యక్తిపై నేటి ప్రభుత్వం అప్పుతెచ్చిందని మండిపడ్డారు. పేదరీక నిర్మూలనే ధ్యేయంగా కూటమి ఎన్నికల ప్రచారం దూసుకుపోతుందని తెలిపారు. వైకాపా ప్రభుత్వం ఇచ్చేది రూపాయి అయితే వసూలు చేసేది 90 రూపాయలు అంటూ మండిపడ్డారు. పేద మధ్య తరగతి ప్రజలపై దోచుకున్న వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించి టిడిపి జనసేన బిజెపి కూటమి విజయం సాధించడానికి ప్రతి ఒక్కరూ ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని కోరారు. ప్రజా స్వామ్యం రక్షించుకునే బాధ్యత కూటమి తో పాటు ప్రజలకు ఉంది ఓటు తో కూటమిని గెలుపించుకోవాలన్నారు. రాష్ట్రాన్ని రక్షించుకోవడం, ప్రజా స్వామ్యం రక్షించుకోవడమే కూటమి లక్ష్యం అని తెలిపారు. వలంట్రీ వ్యవస్థకు వ్యతిరేకం కాదు అన్నారు. వాలంటీర్లను మేము కొనసాగిస్తాం అని స్పష్టం చేశారు. పెన్షన్ విధానం మొట్టమొదటిగా ప్రవేశ పెట్టినది ఎన్టీఆర్, టీడీపీ ప్రభుత్వం అని గుర్తు చేశారు. 1987లో 35 రూపాయలు, పెన్షన్ 3000 రూపాయలును 4000 రూపాయలు పెంచుతాం అని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడగానే పెన్షన్ పంపిణీ ఎన్ని కష్టాలు అయినా పంపిణీ చేస్తాం, అన్నా క్యాంటీన్ తిరిగి తెరిపిస్తామని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో చేసే అభివృద్ధి కార్యక్రమాలు జ్యోతుల నెహ్రూ వివరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లాలోని తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు, జిల్లాలోని ముఖ్య నేతలు నియోజవర్గంలోని ముఖ్య నేతలు, కిర్లంపూడి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మే 7 నుంచి చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో మే 7 నుండి సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.ఎస్.సి.మూర్తి, మన పెద్దాపురం ఫేస్‌బుక్ అడ్మిన్ నరేష్, మిషన్ అన్నపూర్ణ ప్రతినిధి దేవత రాజేష్‌కుమార్‌లు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివారం యాసలపు సూర్యారావు భవనంలో పిసిసి అధ్యక్షులు కూనిరెడ్డి అరుణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పిసిసి గౌరవాధ్యక్షులు బుద్దా శ్రీనివాస్ మాట్లాడుతూ వరుసగా మూడో ఏడాది ఈ సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని, ఉదయం కరాటే క్లాస్‌లు, డ్రాయింగ్, మ్యాథ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, సైన్స్ ప్రయోగాలు వంటి అంశాలలో విద్యార్థులకు సమ్మర్ క్యాంప్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, కావున ఈ అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి రొంగల అరుణ్, యుటిఎఫ్ మండల కార్యదర్శి కెనెడి, యుటిఎఫ్ పట్టణ కార్యదర్శి మధుకుమార్, జయరాజు, చల్లా విశ్వనాథం, పూజిత, అమృత, నమ్రత, డి.శ్యామ్‌కుమార్ స్వామి, గౌస్, వివేక్, ధరణి, సందీప్, బంగారం తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర కలిగిన చర్చిలకు సంబంధించి పుస్తకావిష్కరణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఉభయతెలుగు రాష్ట్రాల్లో చరిత్ర కలిగిన చర్చిలకు సంబంధించి వివరాలను తెలిపే విధంగా చర్చస్ ఇన్ తెలుగు స్టేట్స్ పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగిందని పుస్తక రచయిత సునాత్ కుమార్ తెలిపారు. ఆదివారం కాకినాడ రోటరీ క్లబ్‌లో చర్చిస్ తెలుగు స్టేట్స్ పుస్తకావిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో చరిత్ర కలిగిన చర్చలు ఉన్నాయని, వాటి గురించి భావితరాలకు తెలిసే విధంగా పుస్తకాన్ని రచించడం జరిగిందన్నారు. ఒక్కొక్క చర్చి ప్రాధాన్యత దాని వివరాలు ఫోటోలతో ముద్రించడం జరిగిందని ఆయన తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 87 చర్చిలు సంబంధించి పూర్తి వివరాలను ఈ బుక్‌లో పొందుపరచడం జరిగిందన్నారు. ఆర్కిటిక్ సుధీర్ మాట్లాడుతూ చర్చిలు యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని దాని ఆధారంగా ఫోటోలు సేకరించి పుస్తకాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ పుస్తకాన్ని తయారు చేసేందుకు ఎంతో చరిత్రను తెలుసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. శామ్ బిన్నీ, రంజిత్, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షులు రిక్కీ గూటం ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సత్యవాణి అధ్యక్షులు జాషువా గూటం, ఆంధ్ర బాప్టిస్ట్ సంఘ కాపరి వరప్రసాద్, క్రేక్ మెమోరియల్ భావిష్టి చర్చ్ పున్నయ్య, రచయిత సత్యమూర్తి, వెంకటరత్నం, పలువురు చర్చి ఫాదర్‌లు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రసారానికి అంతరాయం

**కొవ్వూరు, మేజర్ న్యూస్:** కొవ్వూరు 33/11కెవి సబ్ స్టేషన్ వార్షిక మరమ్మతుల్లో భాగంగా సోమవారం ఉదయం 06:00 గంటలు నుండి 08:00 గంటలు వరకు 11/కెవి అన్ని ఫీడర్లు సప్లై నిలుపుదల చేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. వీరభద్రరావు తెలిపారు. దీని వలన పట్టణంలోని గౌతమినగర్, ఫ్యాక్టరీ రోడ్డు, మెయిన్ రోడ్, జూనియర్ కాలేజీ రోడ్, శ్రీనివాసపురం, క్రిస్టియన్ పేట, రాజీవ్ కాలనీలకు సప్లై నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రజలు సహకరించవలసినదిగా కోరారు.

## ఉగాది ఉత్సవ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సేవా భారతి, డబ్బా వెంకటేశ్వరశర్మ, మురమళ్ళ శివయ్య మాస్టారుల ఆధ్వర్యంలో ఆదివారం పెద్దాపురంలోని స్థానిక ట్రినిటి హైస్కూల్ నందు మండల స్థాయి ఉగాది పోటీలు నిర్వహించారు. దీనిలో సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ వారికి ఉగాది పండుగ విశిష్టత, శ్లోకాలు చెప్పడం, వ్యాస రచన, దేశభక్తి గీతాలు, రామాయణంపై క్విజ్ తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ పాఠశాలల నుండి 210 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు నిర్వాహకులు ఎం.శివయ్య మాస్టారు తెలిపారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా తాళ్ళూరి సత్తిరాజు, డొంకాడ రత్న కుమారి, బల్ల రామారావు, చర్ల రామారావు, తాడిగడప సుబ్బారావు, బాలమురళి బద్రిరాజు, వేదాల తిరువెంగాళాచార్యులు, చింతా శ్రీనివాస్‌లు వ్యవహరించారు. నరసింహ దేవర సుబ్రహ్మణ్య కుమార శర్మ, వెంకట భాస్కర లక్ష్మీ దంపతులు రామాయణంపై క్విజ్ నిర్వహించారు. విజేతలకు ఉగాది సందర్భంగా వారి వారి పాఠశాలలకు బహుమతులు అందజేయబడతాయని నిర్వాహకులు తెలిపారు.

# టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### - ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష



ఎటపాక, మేజర్ న్యూస్ : టీడిపి గెలుపే లక్ష్యంగా పని చేయాలి అని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామంలో టీడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు పేరాల వెంకన్న సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవ రావు అధ్వర్యంలో ఆదివారం గుండాల గ్రామంలో జరిగిన జయహో బిసి గర్జన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సభకు ఉమ్మడి అభ్యర్థి మిరియాల శిరీష పాల్గొని మాట్లాడుతూ టీడిపి అధికారంలోకి వస్తే పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అవుతాయి అని అన్నారు.వైసీపీ పాలన అరాచక పాలన అని అటువంటి పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే అవకాశం వచ్చింది అని అన్నారు.వైసీపీ నాయకులు దౌర్జన్యాలు ఆగడాలు ఇక చెల్లవు అని అన్నారు. వైసీపీ ప్రభుత్వము రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని, దాన్ని ఎండగట్టాలంటే జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో టీడీపిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. టిడిపి ప్రభుత్వ హాయంలో బీసీ ల కోసం ఎన్ని సంక్షేమ పథకాలను చంద్రబాబు నాయుడుకు అమలు చేస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చాక బీసీ ల అభివృద్ధిని, సంక్షేమాన్ని పూర్తిగా మరచిపోయింది అని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు గమనించి మీ అమూల్యమైన ఓటు ద్వారా టీడీపీ నీ అధికారం లోకి తీసుకువచ్చి వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.అలాగే వైసీపీ నాయకులు గిరిజనుల పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని గిరిజనులకు అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు..అనంతరం వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వర రావు మాట్లాడుతూ జనసేన, టిడిపి, బీజేపీ పార్టీలు బలపర్చిన రంపచోడవరం నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవిని అలాగే ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కిలారి వేంకటేశ్వరరావు, పాటి చలపతి, బొళ్ళ పుల్లయ్య, నిడదవోలు సూర్యనారాయణ చౌదరి, గడేసుల రంజిత్ కుమార్, నలజాల శ్రీకాంత్, దండముడి రాంబాబు, బచినేని మల్లయ్య, మచినేని రాజేష్, బానోత్ సుక్రు, గుత్తా వెంకన్న, రెడ్డి రామకృష్ణ, వీర్ల శ్రీకాంత్, చింత నరసింహారావు, గోగ్రుముచ్చు రాము, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## ప్రజా ప్రభుత్వానిదే గెలుపు

### - ఎమ్మెల్యే డా. సత్తి సూర్యనారాయణ రెడ్డి.



**బిక్కవోలు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని, రానున్న ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వమే విజయం సాధిస్తుందని అనపర్తి ఎమ్మెల్యే డా. సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం బిక్కవోలు మండలంలోని కొంకుదురు, పందలపాక, ఊలపల్లి, బిక్కవోలు, ఆర్.ఎస్.పేట, బలభద్రాపురం, తొస్సిపూడి గ్రామాల మీదుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ పార్లమెంట్ అభ్యర్థి డా. గూడూరు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాది ప్రజలు మెచ్చిన ప్రభుత్వమని, ప్రజా ప్రభుత్వమని, అందుకే ఈ రోజున ప్రజల నుండి ఇంత భారీ సంఖ్యలో స్పందన లభిస్తుందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగించారని, రానున్న రోజుల్లో అదే పరిపాలన కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను, పార్లమెంట్ అభ్యర్థిగా గూడూరు శ్రీనివాస్ ని అఖండ మెజారితో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రూ.50 వేలు ఆర్థిక సాయం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** అగ్నిప్రమాదంలో సప్లై సామాను గోడౌన్ దగ్ధమైన ప్రమాదంలో పేరవరం గ్రామానికి చెందిన బాధితుడు చిట్టూరి కామేశ్వరరావుకు ఆదివారం రూ.50 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆలమూరు మండలం శివ సాయి లైటింగ్ అండ్ డెకరేషన్ సప్లై కంపెనీ అసోసియేషన్ మరియు ఆత్రేయపురం మండలం శ్రీ వెంకటేశ్వర టెంట్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించినట్లు సంఘం సభ్యులు తెలిపారు.

## ఎన్నికల శిక్షణ ఏర్పాట్లు పరిశీలన



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికల నేపద్యంలో విధి నిర్వహణలో ఉండే ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఈ నెల 12,13 తేదీలలో జరగనున్న శిక్షణా కార్యక్రమ ఏర్పాట్లను సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు ఆదివారం పరిశీలించారు. శిక్షణ జరిగే పీఆర్ కళాశాల ప్రాంగణాన్ని అధికారులతో కలిసి సందర్శించిన ఆయన చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులు, సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఆయన వెంట డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, తహసీల్దార్ దొర, ఇతర ఎన్నికల అధికారులు ఉన్నారు.

## 100 వారములు పూర్తయిన 'చదువంటే మాకిష్టం'



**కాకినాడ, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ వివేకానంద పార్క్ లో గల గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో ఆదివారం నాడు 100వ వారం పాఠశాల విద్యార్థులతో 'చదవటం మాకిష్టం-సండే స్టోరీ టైం' కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయంలో గల బాల సాహిత్యం పుస్తకములతో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. కాకినాడ నగరంలోని పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు అక్బర్ బీర్బల్ కథలు, పిల్లల బొమ్మల భారతం, మన ఊరు మారింది తదితర పుస్తకములను చదవటం జరిగింది. ఈ కార్యక్రమంలో ములంపాక శ్రీనివాసరావు మాట్లాడుతూ కాకినాడ గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో 2022 సంవత్సరంలో ప్రారంభించిన పాఠశాల విద్యార్థులకు చదవటం మాకిష్టం సండే స్టోరీ టైం కార్యక్రమం నేటితో 100 వారాలు పూర్తి అయిందని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు పుస్తక పఠనం పట్ల ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల నిర్వహణలో సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే - డాక్టర్ అడ్డాల




**కాకినాడ, మేజర్ న్యూస్ :** మన ఆహారపు అలవాట్లు, జీవన శైలి కారణంగా రోగాలు వస్తాయి కాబట్టి మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని రాష్ట్ర ఐడిఎ సిడిహెచ్ కన్వీనర్ డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 1950 నుండి ప్రతి ఏటా ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రతిరోజు 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలని, ఇది లోపిస్తే ఊబకాయం, మధుమేహం, బద్ధకం, నీరసం వంటి రోగాల బారిన పడతారని అన్నారు. ప్రజల జీవితాలకు మంచి ఆరోగ్యాన్ని జోడించడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ప్రోత్సహించడం, ఆరోగ్య వనరులు అందరికీ అందుబాటులో అందేటట్లు చేయడం ఈ దినోత్సవ లక్ష్యమని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ వేసవి తీవ్రత రోజురోజుకి పెరిగిపోతున్నందున, ప్రతి ఒక్కరు మజ్జిగ, కొబ్బరి నీళ్ళు, నిమ్మ రసం, పుచ్చకాయ, తర్బుజ వంటి శరీరానికి చలువ చేసే పదార్థాలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ కే.వెంకటరమణ, రవిశంకర్ పట్నాయక్, ఓం నమశ్శివాయ, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## 8న సూర్యకళామందిరంలో సంఘం శరణం గచ్ఛామి నృత్య రూప నాటక ప్రదర్శన

### - జయప్రదం చేయాలని ప్రజాసంఘాల విజ్ఞప్తి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితం కృషిని వివరిస్తూ హైదరాబాద్ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు రూపొందించిన సంఘం శరణం గచ్ఛామి నృత్య రూప నాటక ప్రదర్శన ఏప్రిల్ 8వ తేదీ సోమవారం సాయంత్రం 6 గంటలకు కాకినాడ సూర్యకళామందిరంలో జరుగుతుందని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఉదయం స్థానిక యుటిఎఫ్ టీచర్స్ హెూం లో యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 14 బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా సిఐటియు, యుటిఎఫ్, జెవివి, కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, డివైఎఫ్ఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నాటక ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు రూపొందించిన ఈ నాటకం 500 పైగా ప్రదర్శనలు జరిగాయన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో తయారు చేసిన ఈ నాటకాన్ని నగర ప్రజలు తిలకించాలని కోరుతున్నామన్నారు.

సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడని చాటి చెప్పడానికే ఈ నాటకం ప్రదర్శించడం జరుగుతుందన్నారు. అంబేద్కర్ కృషి, ఆయన ఆశయాలు, ఆలోచనలు ఎంత విస్తృతంగా ఉన్నాయో ఈ నాటకం చూస్తే రేఖామాత్రంగా అర్థం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎన్. గోవిందరాజులు, వి.వి. రమణ, పాములయ్య, కె. నాగ జ్యోతి, మలక వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు..

## అభ్యర్థిగా నియమించడం పట్ల కృతజ్ఞతలు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కొవ్వూరు రిజర్వుడ్ నియోజకవర్గ లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నియమించడం పట్ల బొంతా శ్యామ్ రవి ప్రకాష్ ఆ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది రైల్వేస్టేషన్‌కి పూర్వవైభవం తీసుకొచ్చి అన్ని రైలు ఆగేవిధంగా చూస్తానన్నారు. బస్సులు బస్టాండ్ కి వచ్చేలా చేసి కొవ్వూరు ప్రజల ఇబ్బందులు పోగొడతానన్నారు. అవినీతి రహిత కొవ్వూరు గా తయారు చేసి ప్రజాస్వామ్యాన్ని బ్రతికిస్తానని పేర్కొన్నారు. ఇప్పటి వరకు పాలకులు కొవ్వూరు నియోజకవర్గంలోని సంపాదను దోచుకొని ప్రజల సంక్షేమాన్ని మరిచరాని విమర్శించారు. యస్సి హాస్టల్ విద్యార్థుల కష్టాలను పట్టించుకొనే మంత్రి గాని ఎమ్మెల్యే గాని లేకపోవడం బాధాకరం అన్నారు. నియోజకవర్గంలో యస్సిల సమస్యలను తీర్చలేని నాయకులు నాయకులేనా అని ప్రశ్నించారు. కొవ్వూరులో సమస్యలు చాలా వున్నాయని, ప్రణాళిక బద్దంగా తీర్చేందుకు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని నియోజకవర్గం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కొవ్వూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని, రాష్టంలో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయకత్వం లో పేదరిక నిర్మూలన సంక్షేమ, ఉపాధి పథకాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.


## అమర వీరునికి ఘన నివాళి



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌లో కానిస్టేబుల్ గా పనిచేయుచూ 2014, ఏప్రిల్ 7న విధి నిర్వహణలో ఉండగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులు జరిపిన ఐఈడి పేలుడులో ప్రాణాలు కోల్పోయిన పిఠాపురం పట్టణం రథాలపేటకు చెందిన తోట పున్నారావు జ్ఞాపకార్థం కాకినాడ జిల్లా కలెక్టర్ మరియు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారి ఆదేశాల మేరకు ఆదివారం ఆయన స్వగ్రామమైన పిఠాపురం పట్టణం రథాలపేటలోని బీసీఎం స్కూల్‌లో ఆయన త్యాగాన్ని సంరించుకుంటూ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి శ్రీనివాస్, మండల విద్యాధికారి ఆర్.వి ప్రసాద్, పిఠాపురం పట్టణ ఎస్.ఐ ఆర్. మురళి మోహన్, సి.ఆర్.పి.ఎఫ్. ఎ.ఎస్.ఐ పి.రమేష్, పిఠాపురం యూత్ లీడర్ రమణ, ఇతర పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు మరియు ఎన్.సి.సి. విద్యార్థులు సహా ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దివంగత కానిస్టేబుల్ తోట పున్నారావు తల్లిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎన్‌సిసి విద్యార్థులు మార్చిపాస్ట్ మరియు కుటుంబ సభ్యులు స్వగ్రామంలో ర్యాలీ నిర్వహించారు. దేశ సేవలో తన ధైర్యసాహసాలు, త్యాగం చేసినందుకు గాను దివంగత కానిస్టేబుల్ కు నివాళులర్పించారు. అమరవీరుల త్యాగం, మన దేశాన్ని రక్షించడంలో మన ధైర్యమైన భద్రతా సిబ్బంది ప్రదర్శించిన నిస్వార్థ అంకితభావం మరియు ధైర్యానికి గుర్తుగా పనిచేస్తుందని, ఆయన స్మృతిని గౌరవిస్తూ, మన దేశం కోసం అంతిమ త్యాగం చేసిన వారందరికీ మద్దతునిస్తూ, స్మరించుకుందామని సీఐ శ్రీనివాస్ అన్నారు.

## కోళ్ల ఫారం దగ్ధం

### - 5 లక్షల ఆస్తి నష్టం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని వద్దిపర్రు గ్రామంలో ఇందుకూరి వెంకట సత్యనారాయణ రాజు రైతుకు చెందిన కోళ్ల ఫారం ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైంది. దీంతో రూ.5 లక్షలు నష్టం వాటిల్లింది. ఆ సమయంలో కోళ్లు లేకపోవడంతో కొంతమేర నష్టం తగ్గింది. లేకుంటే మరింత ఆస్తి నష్టం సంభవించేదని తోటి రైతులు తెలిపారు. ఇతర పాకలకు మంటలు వ్యాపించకుండా స్థానికులు ఆర్పి వేశారు. సంఘటన ప్రాంతాన్ని ఎస్సై శ్రీనివాసు, స్థానిక రెవెన్యూ అధికారి యార్లగడ్డ ఏలియా పరిశీలించి నష్టం అంచనా వేశారు.

## రంపచోడవరం ఎమ్మెల్యే టికెట్‌పై పునరాలోచన చేయాలి

### - టీడీపీలోకి భారీగా చేరికలు - మండల కమిటీ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఎమ్మెల్యే టికెట్ పై టీడీపీ అధిష్టానం పునరాలోచన చేయాలని, పార్టీ కోసం కష్టపడి పని చేసిన వంతల రాజేశ్వరిని అధిష్టానం గుర్తించి రంపచోడవరం ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని మండల కోరారు. ఆదివారం అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం రాజు పేట గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు ఆధ్వర్యంలో టీడీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో టీడీపీ మండల ముఖ్య నాయకులు మాట్లాడుతూ వరదల సమయంలో, ఇతర సమయాలలో పార్టీ కోసం, నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరిని అధిష్టానం గుర్తించి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని వారు కోరారు. అధిష్టానం పిలుపు మేరకు నారా చంద్రబాబు నాయుడు ఎవరికి టికెట్ ఇచ్చినా పార్టీ కోసం పనిచేస్తామని, నియోజకవర్గ ప్రజలకు వంతలకు టికెట్ ఇస్తే గెలుపు ఖాయమని వారు ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం వైసీపీ పార్టీ నుంచి సుమారు 50 కుటుంబాలు టీడీపీ పార్టీ లోకి చేరడం జరిగింది. వారికి నియోజకవర్గ ఇంచార్జి వంతల రాజేశ్వరి పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ సభ్యులు మువ్వ శ్రీనివాస్, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు ముత్యం సురేష్ గౌడ్, మండల తెలుగు యువత అధ్యక్షులు నాలాజాల మధు, నాయకులు, కార్యకర్తలు, అభమానులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



రంపచోడవరం, మేజర్ న్యూస్ : విలీన మండలాల పరిధిలోని గ్రామాల్లో ఆదివాసీలపై దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలుగుదేశం పార్టీ రంపచోడవరం మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు ఆదివారం డిమాండ్ చేశారు.

ఎలక్షన్ పేరుతో రాత్రి పూట ఆదివాసి గ్రామాల్లో ఎలక్షన్ ప్రచారం చేసుకుంటూ, ఆదివాసీలపై దాడి చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు అనుచరులు, వైసీపీ పార్టీ మనుషులు, పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సురేష్ బాబు పేర్కొన్నారు. ఎలక్షన్ పేరుతో రాత్రి పూట ఆదివాసి గ్రామాల్లో గొడవలు పెడుతున్న వైసీపీ ఎమ్మెల్సీపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కారం సురేష్ బాబు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఎక్కడ? అని ప్రశ్నించారు. గిరిజన ప్రాంతంలో గిరిజనులకు ట్రైకర్ రుణాలు, బీసీ కార్పొరేషన్ రుణాలు, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, మైనార్టీ కార్పొరేషన్ రుణాలు, అగ్రవర్ణాల కార్పొరేషన్ రుణాలు, కాపు కార్పొరేషన్ రుణాలు ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. వైకాపా ప్రభుత్వంలో పేదవాడికి ఇంతవరకు గూడు లేదని, రాష్ట్రానికి రాజధాని లేదని, రైతులకు వ్యవసాయ యాంత్రిక పరికరాలు లేవన్నారు. ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల, జీవో నెంబర్ 03 కు రివ్యూ పిటిషన్ విషయంలో అధికార పార్టీ ఇంతవరకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపించలేదన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతంలో 1917, 1/59,1/70 చట్టాలు అమలు చేయడం లేదని, పీసా (గ్రామ సభ) చట్టం, అటవీ సంరక్షణ సవరణ బిల్లు 2023 ను ఎందుకు ఆమోదించారని ప్రశ్నించిన అమాయక ఆదివాసీలపై గత రాత్రి అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని కూనవరం మండలం కుటూరు గ్రామంలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్సీ అనంత బాబును ప్రశ్నించినందుకు అనంత బాబు అనుచరులు, పోలీసులు అమాయక ఆదివాసీలపై దాడి చేసి తూపాకిలతో బెదిరించటమే కాకుండా తూపాకి మడమతో మిడియం రాముకి తలపైన, సోడే వినోద్ కు వీపుపై తీవ్రంగా కొట్టడం జరిగిందన్నారు. అలాగే ఎలక్షన్ కమిషన్ రాత్రిపూట ప్రచారం చేయాలని కొత్త రూల్ ఏమైనా పెట్టిందా అని ప్రశ్నించారు. కాబట్టి ఎమ్మెల్సీ అనంత బాబుపై ఉన్న కండిషన్ బెయిల్ రద్దు చేయాలని, ఏజెన్సీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. కాబట్టి తక్షణమే ఎమ్మెల్సీ అనంత బాబును సెంట్రల్ జైలుకు పంపించాలని ఎలక్షన్ కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. ఆదివాసీ సమాజం గొడవలతో కాకుండా రానున్న ఎలక్షన్లలో కర్రలు, తుపాకులు కంటే పదునైన ఆయుధం ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## వైశ్యలను గంజాయి అమ్మేవారిగా వ్యాఖ్యానించడం తగదు

### - స్నేహితులతో కలసి వెళితే బలవంతంగా టిడిపి కండువా కప్పారు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** చంద్రబాబు వైశ్యలను గంజాయి అమ్మేవారిగా వ్యాక్యానించడం పై వై. ఎస్.ఆర్.కాంగ్రెస్ నగర వాణిజ్య సెల్ కన్వీనర్ బుర్రంశెట్టి బ్రహ్మయ్య తీవ్ర అభ్యంతరం తెలియజేశారు. చంద్రబాబు వ్యాఖ్యలను తీవ్రంగా బ్రహ్మయ్య ఖండించారు. ఆదివారం ఏలూరు ఎమ్.ఎల్.ఏ. ఆళ్ల నాని క్యాంప్ కార్యాలయంలో ఆళ్ల నానిని బుర్రంశెట్టి బ్రహ్మయ్య కలసి తనపై అపోహలు నమ్మ వొద్దని,పాత పరిచియాల వలన స్నేహితులతో కలసి టి.డి.పి.ఎమ్.ఎల్.ఏ. అభ్యర్థి బడేటి చంటిని కలవగా,అక్కడున్న టి.డి.పి. వారు బలవంతంగా నాకు ఇష్టం లేకుండా,టి.డి.పి. పార్టీ ఖండువా నాపై కప్పారే తప్ప నాకు టి.డి.పి.లో చేరే ఆలోచన ఎంత మాత్రం లేదని,నేను వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్య కర్తనని, పార్టీ బలోపేతానికి, ఆళ్ల నాని గెలుపుకి నా శాయ శక్తుల కష్టపడతానని అన్నారు. వైశ్యల అభివృద్ధికి పాటు పడే జగన్ మోహన్ రెడ్డి విజయానికి వైశ్యలు కృషి చెయ్యాలని బ్రహ్మయ్య కోరారు. వారి వెంట కోఅప్సన్ సభ్యులు గుడివాడ రామ చంద్ర కిషోర్,రాష్ట్ర వైశ్య నాయకులు మోటమర్రి సదానందం,ఈడా చెర్మన్,నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్ వున్నారు.

# అస్తమించిన జ్యోతుల





### - పదేళ్లు కాకినాడ మున్సిపల్ చైర్మన్ గా వెలుగొందిన జ్యోతులసీతారామ మూర్తి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** మధ్యతరగతి కుటుంబం నుండి అనూహ్యంగా రాజకీయాల్లో వచ్చి మున్సిపల్ చైర్మన్ గా పదేళ్లు పనిచేసి వందేళ్ల గుర్తింపు తెచ్చుకున్న జ్యోతుల సీతారామమూర్తి అంటే కాకినాడ నివాసులకు తెలియని విషయం కాదు. జ్యోతుల (90) 2024 ఏప్రిల్ 7 సాయంత్రం 5గంటలకు అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరమ పదించారు. జారి పడిపోయిన ఘటనలో గత పదిరోజులుగా చికిత్స పొందుతున్నారు. గత ఏడాది నుండి ఆరోగ్యం క్షీణించి వైద్య సేవలు పొందుతున్నారు. కాకినాడ మున్సిపాలిటీ లో పదేళ్ల పాటు 1982 నుండి 1992 వరకు మున్సిపల్ చైర్మన్ గా సేవలు చేసిన ఆయన తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నా రు. 1982 లో పరోక్ష పద్దతిలో 1987లో ప్రత్యక్ష పద్దతి లో ఎన్నికయ్యారు. అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు దగ్గర ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు. ఎస్.ఆర్.ఎం.టి. లో మేనేజర్‌గా పని చేసిన జ్యోతుల కె.వి.ఆర్. చౌదరి ప్రోద్బలంతో డమ్మీ అభ్యర్థిగా వార్డు కౌన్సిలర్‌కి నామినేషన్ పత్రం వేయించడం.. యాదృచ్ఛికంగా స్క్రూటినీలో అసలు అభ్యర్థి అప్లికేషన్ రద్దు కావడంతో జ్యోతుల అభ్యర్థిగా నిలవడం, ఆ క్రమంలో కౌన్సిలర్‌గా, చైర్మన్‌గా ఎన్నికవ్వడం. రాజకీయాల పట్ల ఏమాత్రం ఆసక్తి లేని జ్యోతుల తన పదవీకాలంలో రాజకీయ అనుభవజ్ఞుల కంటే మిన్నగా పని చేసి అన్ని పార్టీల మన్ననలు స్వంతం చేసుకున్నారు. జనరేషన్ మారడంతో నేటి రాజకీయాల్లో పూర్వ తరం నాయకులు సి.వి.కె. రావు, మల్లాడి స్వామి ఆ కోవలో జ్యోతుల సీతారామమూర్తి గురించి తెలిసినవారు అరుదయ్యారు. జ్యోతుల హయాంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఆయనను గౌరవిస్తాయి. ఆయన హయాంలో పట్టణ త్రాగునీరు అవసరాలు తీర్చే బృహత్తర ప్రణాళిక అమలయ్యింది. ఇప్పుడున్న మున్సిపల్ పాఠశాలలన్నీ ఆయన హయాంలో నిర్మించినవే. ఆయన పార్థివ దేహం అపోలో ఆసుపత్రిలో వుంచారు. సోమవారం విజ్జపు రెడ్డి హిందు స్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించనున్నారు.

## గొల్లప్రోలులో ఘనంగా నూకాలమ్మ జాతర





**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు పట్టణం మెయిన్ రోడ్‌లో కొలువైయున్న నూకాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్షులు మొగలి అయ్యారావు ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త గొల్లపల్లి చిన్న బాబి అధ్యక్షతన ఆదివారం వేకువజాము నుండి కొత్త అమావాస్య పురస్కరించుకొని ఆలయ పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా గొల్లప్రోలు నగర ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నారు. దీనిలో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు సాయంత్రం నాలుగు గంటల నుండి కేరళ రాష్ట్రానికి చెందిన సాంస్కృతిక కళాకారులచే విభిన్న వేషధారణలో మహంకాళి, కోయ ప్రదర్శన వేషాలతో ప్రజలను ఆకర్షిస్తూ గొల్లప్రోలు పురవీధులలో బ్యాండ్ బాజాలు భజంత్రీలు డప్పులతో కనుల విందుగా నూకాంబిక జాతర మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గలిపిల్లి చిన్న బాబి, గొల్లప్రోలు మాజీ శివాలయం చైర్మన్ కీర్తి వెంకటరమణ, వైయస్సార్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మొగలి అయ్యారావు, మిత్రమండలి సభ్యులు, పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విమలా బాబ్జి తదితరులు నూకాంబిక జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మిరియాల శిరీష దేవి ఎమ్మెల్యే అభ్యర్థి

### - నియోజకవర్గ పరిశీలుకులు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** రంపచోడవరం నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి అని అధిష్టానం నిర్ణయించింది అని టీడీపీ పరిశీలికులు చెల్లబోయిన శ్రీనివాస్ ఆదివారం గుండాల కాలనీలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రంపచోడవరం నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి నీ నియమించడం జరిగింది అని అందరూ కలసి కట్టుగా పనిచేయాలని అన్నారు.కొందరు ఆశావహులు పార్టీ నియమాలకు వ్యతిరేకంగా వ్యాహరిస్తున్నారు అని అది నా దృష్టికి వచ్చింది అని, ఇప్పటికైనా తీరు మార్చుకొని అందరి తో కలసి పార్టీ కోసం పని చేయాలి అని సూచించారు. అధిష్టానం నిర్ణయం మేరకు పార్టీ అభివృద్ధి కోసం పని చేయాలి తప్ప సొంత నిర్ణయాలతో పని చేస్తే పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడం ఖాయం అని హెచ్చరించారు. పార్టీ ఎవరికి అయితే టికెట్ ఇచ్చిందో వారితో కలసి అందరు సమన్వయంతో ముందుకు పోవాలి తప్ప పార్టీ వ్యతిరేక నిర్ణయాలు తీసుకోకూడదు అని అన్నారు. టిడిపి గెలుపు కోసం అందరూ కష్టపడి పని చేయాలి అని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మిరియాల శిరీష దేవిని గెలిపించి మీ అందరి సహకారంతో అసెంబ్లీ ఎమ్మెల్యేగా. ప్రమాణ స్వీకారం చేపిస్తాను అని భరోసా ఇచ్చారు.

## ఈనెల 9న ఉగాది కవి సమ్మేళనం

**పెనుమంట్ర,మేజర్ న్యూస్:**ఉగాది సందర్భంగా శివుడు కళా సేవా స్రవంతి ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలకు మార్టేరు రోటరీ హాల్ నందు ఉగాది కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు శివుడు సంస్థ సభ్యులు ఎల్.వి.ఎస్ మూర్తి, పి.వెంకట్రామయ్య తెలిపారు.విద్యార్థిని విద్యార్థులకు కవితల పోటీ నిర్వహించి బహుమతులు అందజేస్తారన్నారు.మరిన్ని వివరాలకు 9705292925 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

## ఓడూరులో 30 మంది తెలుగుదేశం పార్టీలో చేరిక

**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :** ఓడూరు గ్రామం లో 30 మంది దళితులు, మాజీ మంత్రి టీడీపీ పోలీట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. జగన్ రెడ్డి ప్రభుత్వం 27 సంక్షేమ పథకాలను రద్దుచేసి, దళితులను హత్య చేసి డోర్ డెలివరీ చేసిందని ఇటువంటి అరాచక ప్రభుత్వాన్ని సాగనంపెందుకే తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు దళితులు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో ఆసూరి అశోక్ కుమార్, సాదే శ్రీను ,గడ్డం చిట్టిబాబు, నేతల బాబురావు ,నేతల చిట్టిబాబు, గొల్ల విష్ణువు ,గొల్ల సురేష్ కుమార్ ,మాకా పద్మరాజు ,మాకా వెంకటేష్ ,వెంకటేష్ కొట్టు సత్యవంతుడు, ఆసూరి రాజకుమార్ ,బుర్ర భాస్కరరావు ,మామిడిపల్లి కాంతారావు, మామిడిపల్లి విజయబాబు ,కప్పల యిర్మియా ,కప్పల చంటి ,గేడ్డం కిరణ్ కుమార్ ,బుర్ర సురేష్, సాదే విజయ్ కుమార్ ,దుండి శ్రీను, గేడ్డం సునీల్ ,దుండి సాగర్, నల్లి నాగేశ్వరరావు, మారంపూడి వెంకటేశ్వరరావు, మారంపూడి రవీంద్ర ,దాసరి అఖిల్ ,ఆసూరి శ్రీను ,నేతల చిన్నారావు, ఉన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకువాడ నరసింహరాజు (చెరుకువాడ రాజు) పీతల బాబ్జి, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.